బండి రమేష్‌ను కలిసిన అజయ్



కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్‌ను కలిసిన మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్, నాయకులు

బాలానగర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలుపొందిన బొమ్మక అజయ్ మంగళవారం కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్‌ను బాలానగర్ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా అజయ్‌ను బండి రమేష్ శాలువాతో సత్కరించి అభినందించారు. పార్టీ అభ్యున్నతికి, ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యూత్ కాంగ్రెస్ నాయకులు కీలక పాత్ర పోషించాలని బండి రమేష్ సూచించారు. కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ సలీం, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఆరీఫ్, బాలాజీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ ఎండీ సుల్తాన్, కూకట్‌పల్లి డివిజన్ ప్రెసిడెంట్ జోగారావు, జనరల్ సెక్రెటరీ డి.ప్రణీత, కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ ప్రెసిడెంట్ రంగస్వామి తదితరులు అజయ్ వెంట ఉన్నారు.

'బాలుడి కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వాలి'

బాలానగర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ ఇందిరాగాంధీపురం నాలాలో శుక్రవారం పడి గల్లంతై మృతి చెందిన బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ నాయకులతో కలిసి జడ్సీని సర్కిల్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కొడుకును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాలుడి కుటుంబానికి రూ.5లక్షల నష్ట పరిహారం, బాలుడి తండ్రికి జీహెచ్‌ఎంసీలో ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని ఆయన వినతిపత్రంలో జడ్సీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య, యూసుఫ్ తదితరులు బండి రమేష్ వెంట ఉన్నారు.

కల్వర్టుపై ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి



జడ్సీ అపూర్వచౌహాన్ కలిసి కల్వర్టు పరిస్థితిని వివరిస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): నాగార్జున కాలనీ, అక్షయ్ ఎన్‌క్లేవ్‌కు మధ్యన ఉన్న కల్వర్టుపై ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్‌ను మంగళవారం కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ కలిసి విన్నవించారు. ఈ కల్వర్టుపై నుంచి వందలాది మంది విద్యార్థులు, కార్మికులు రాకపోకలు సాగిస్తుంటారని, అదుపు తప్పితే నాలాలో పడిపోయే ప్రమాదం ఉందని జడ్సీకి వివరించారు. నేలకొరిగిన ఫెన్సింగ్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని పది రోజుల క్రితం అధికారులకు వినతిపత్రం అందజేశామని, ఇప్పటివరకు పురోగతి లేదని, ఇప్పటికైనా నిధులు మంజూరు చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని జడ్సీకి విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు బాగయ్య, సురేందర్‌నాయుడు, శిల్ప కుమారీ, సందీప్ ఉన్నారు.

ట్రేడ్ లైసెన్స్ లేకుంటే చర్యలు



ట్రేడర్స్ ఓనర్స్‌తో సమావేశమైన డా.కార్తీక్

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మూసాపేట్ సర్కిల్ ఏఎంవోహెచ్ డా.కార్తీక్ అన్నారు. ఈ మేరకు సర్కిల్ పరిధిలోని బిజినెస్ ట్రేడర్స్ ఓనర్స్‌తో మంగళవారం మూసాపేట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో డా.కార్తీక్ మాట్లాడారు. ప్రతి దుకాణం ముందు తడి, పొడి చెత్త కోసం వేర్వేరుగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హోటల్స్, టిఫిన్ సెంటర్స్, తినుబండారాలు అమ్మే వారు తప్పని సరిగా చేతులకు గ్లౌజులు, తల, ఫేస్‌కు మాస్క్ ధరించాలన్నారు. ఆరోగ్య నియమ, నిబంధనలు ఉల్లంగిస్తే పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడంతో పాటు జరిమానాలు విధిస్తామన్నారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్, ఎస్ఆర్‌పీలు, జవాన్లు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

క్రిస్మస్ కార్నివాల్



కూకట్‌పల్లిలోని అశోకా వన్ మాల్‌లో మంగళవారం క్రిస్మస్ కార్నివాల్‌ను అశోకా డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ ఎండీ ఎస్.జైదీప్ రెడ్డి ప్రారంభించారు. జనవరి 26వ తేదీ వరకు రూ.5వేలు ఆపైన షాపింగ్ చేసిన వారి లక్కీ డ్రా ద్వారా రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషిన్, స్మార్ట్ టీవీ, సౌండ్ బార్, మొబైల్ ఫోన్లు గెలుచుకోవచ్చన్నారు. క్రిస్మస్ సందర్భంగా మాల్‌ను అలంకరించామని, ప్రతిరోజూ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి)

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

హైదర్‌నగర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనానికి మరో ద్విచక్రవాహనం వేగంగా వచ్చి ఢీ కొట్టడంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శ్రీలతరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా కారంపూడికి చెందిన మున్నంగి మధుసూదన్ పవన్‌కుమార్ రెడ్డి(26) ప్రైవేట్ ఉద్యోగి. ఇతను కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-6లోని ఓ హాస్టల్‌లో ఉంటున్నాడు. మధుసూదన్ సోమవారం రాత్రి 11గంటల సమయంలో ద్విచక్రవాహనంపై గోకుల్‌ప్లాట్స్ వైపు నుంచి కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-9 రోడ్డులో వస్తుండగా మరో ద్విచక్రవాహనం (ఏపి39ఆర్ఎక్స్7870)పై వేగంగా వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి ఢీ కొట్టాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన మధుసూదన్ సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.

కూకట్‌పల్లిలో వ్యక్తి..

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): అల్వాల్‌కు చెందిన నారాయణ్ అనిల్ కుమార్(59) కూకట్‌పల్లిలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కేపీహెచ్‌బీలో సెక్యూరిటీ సర్వీసెస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అతను రోజూలాగే సోమవారం రాత్రి 10.30 గంటల సమయంలో స్కూటర్‌పై ఇంటికి వెళ్తున్న క్రమంలో కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం సమీపంలో కాకతీయ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చి కారును ఢీ కొట్టడంతో ముందున్న మరో కారును ఢీ కొట్టగా ఆ కారు స్కూటర్‌ను ఢీకొట్టడంతో నారాయణ్ అనిల్ కుమార్ కిందపడిపోయాడు. అతడికి బలమైన గాయాలు కావడంతో వెంటనే అంబులెన్స్‌లో హైటెక్‌సిటీ యశోదా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో చనిపోయినట్టు వైద్యులు ధృవీకరించారు. మృతుడి కుమార్తె ప్రీతి పవార్ ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు!

- జంట సర్కిళ్ల పరిధిలో ప్రారంభమైన ఇంటింటి సర్వే
- ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తులే ప్రామాణికం



కేపీహెచ్‌బీ ధర్మారెడ్డి కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ మేరకు ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించింది. ఏడాది ప్రజాపాలన పూర్తయిన నేపథ్యంలో ఈనెల 16వ తేదీ నుంచి ఇందిరమ్మ ఇళ్ల సర్వే కూకట్‌పల్లి, మూసాపేట్ జంట సర్కిళ్ల పరిధిలో అధికారికంగా ప్రారంభించారు. జీహెచ్‌ఎంసీ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరుగుతూ దరఖాస్తుదారులు చెప్పిన విషయాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చే పనిలో నిమగ్నమయ్యారు.

జంట సర్కిళ్ల పరిధిలో లెక్క ఇదీ..

కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో.. ఓల్డ్‌బోయిన్‌పల్లి-10,237, బాలానగర్-8,313, కూకట్‌పల్లి-8,439, వివేకానందనగర్-5,012, ఆల్విన్‌కాలనీ-10,239, హైదర్‌నగర్-4,638, మూసాపేట్ సర్కిల్ పరిధిలో.. కేపీహెచ్‌బీ కాలనీ-3,877, బాలాజీనగర్-5,741, మూసాపేట్-8,810, అల్లాపూర్-13,229, ఫతేనగర్-9,652 ఇలా ఉన్నాయి.

'డబుల్' ఇళ్లు ఇస్తారని ఆశ

సొంత స్థలం లేకున్నా ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు పెట్టుకున్నారు. అర్హత ఉందా? లేదా అనేది కాకుండా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. దీంతో జాగా లేని వారికి గత ప్రభుత్వ హయాంలో డిగ్నిటీ హోమ్స్ పేరుతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించారు. ఇప్పటికే గ్రేటర్‌లో పలు దశల్లో 68వేలు లాటరీ పద్ధతిలో కేటాయించగా.. ఇంకా 25 వేలకు పైగా పెండింగ్‌లో ఉండడంతో వాటికి ఇందిరమ్మ పేరు పెట్టి ఇళ్లు కేటాయిస్తారని దరఖాస్తు దారులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇది ఇలా ఉండగా.. ఆధార్ నంబర్‌తో ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఏమైనా ఇళ్లు పొందారా? సొంత ఇల్లు రిజిస్ట్రేషన్ అయి ఉందా? అనేది చూసిన తర్వాత అర్హుల జాబితా ప్రభుత్వం వద్దకు వెళ్తుంది. దీంతో ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి ఎన్ని ఇళ్లు కేటాయిస్తే అన్ని ఇళ్లు అర్హులైన జాబితాలో ఉన్న వారికి దశల వారీగా కూకట్‌పల్లి ప్రజలకు వస్తాయి.

సొంత జాగా ఉంటేనే రూ. 5 లక్షలు

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల కల సాకారమయ్యే వేళ ఆసన్నమైందని చెప్పొచ్చు. నిరు పేదలు, పేదలకు ఏడాది పాలన పూర్తయిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి శుభవార్త చెప్పారు. కానీ ప్రస్తుతం కూకట్‌పల్లి నియోజకవర్గంలో అల్లాపూర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి ప్రాంతాల్లో ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. తక్కువ దరఖాస్తులు వచ్చిన కేపీహెచ్‌బీలో ఇందిరమ్మ ఇంటి కోసం అక్కడక్కడా సొంత జాగా ఉన్నా ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటిని నిర్మించుకుంటేనే రూ.5లక్షలు ఇస్తారు. కానీ అలా ఇళ్లు నిర్మించుకునే వారు ఎందరు? మీరు ఎలా అయినా కట్టుకోండి మేము జాగా ఉన్న వారికి డబ్బులు ఇస్తామంటే మాత్రం ముందుకొచ్చే వారి సంఖ్య అధికంగానే ఉంటుంది. ఇది కాస్త నిర్మాణదారుడికి ఆర్థిక సహాయం అందించినట్టు అవుతోంది. జాగా లేదు.. సొంత ఇల్లు లేదు అని చాలా మంది ఇందిరమ్మ ఇంటి కోసం ప్రజా పాలన కోసం దరఖాస్తు పెట్టుకున్నారు. ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేకున్నా ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తులు ఒక్కో డివిజన్‌లో వెయ్యికి పైగా వచ్చాయి. కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మంది పెళ్లైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇంటింటి సర్వేలో మాత్రం వారంతా ఒకే ఇంటిలో నివాసం ఉంటున్నట్టు తేలింది. ఇటువంటి వారి జాబితా గురించి ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా నమోదు చేస్తూ ఎంత మంది ఉన్నా ఒక్క దరఖాస్తునే పరిశీలనలోకి తీసుకుంటున్నారు. దీంతో ఎంత మంది దరఖాస్తు చేసుకున్నా సర్వేలో ఎంత మంది అర్హులు మిగులుతారనేది త్వరలోనే తేల్చనున్నారు.

రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి



అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టిన బీఆర్‌ఎస్ నాయకులు

బాలానగర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): లగచర్ల పేద గిరిజన రైతులపై కేసులు పెట్టి వారిని జైళ్లో నిర్బంధించడం అమానుషమని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ.. బీఆర్‌ఎస్ నేతలు నిప్పులు చెరిగారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు కార్పొరేటర్లు డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి అంబేడ్కర్ విగ్రహాల వద్ద నిరసనకు దిగారు. రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుష, అమానవీయ, అణచివేత విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి బుద్ధిని ప్రసాదించాలని కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి కార్పొరేటర్లు పండాల సతీష్‌గౌడ్, జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓల్డుబోయినపల్లి హస్మత్‌పేట చౌరస్తా వద్ద..

ఓల్డుబోయినపల్లి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తోందని ప్రజలను, రైతులను నమ్మించి మోసం చేసిందని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి హస్మత్‌పేట చౌరస్తా వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. రేవంత్ సర్కార్ రైతులపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కర్రెజంగయ్య, సయ్యద్ ఎజాజ్, ఇర్ఫాన్, మేకల హరినాథ్, మన్నె ఉదయ్‌యాదవ్, పోచయ్య చరణ్‌సింగ్ పిట్ల రాజూ, శశికళ, మంజుల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ధన్వంతరి' విచారణకు ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలి



కాచిగూడ నుంచి ర్యాలీగా వెళ్తున్న ధన్వంతరి ఫౌండేషన్ బాధితులు

బర్కత్‌పుర, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ధన్వంతరి ఫౌండేషన్ అక్రమాల విచారణకు ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలని ధన్వంతరి బాధితుల ఫోరం కన్వీనర్ గిరిప్రసాద్‌శర్మ డిమాండ్ చేశారు. పెట్టుబడుల పేరుతో రూ.వెయ్యి కోట్లు మోసగించిన ధన్వంతరి ఫౌండేషన్ ఎండీ కమలాకర్‌శర్మను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ధన్వంతరి ఫౌండేషన్ బాధితులు కాచిగూడ నుంచి సీసీఎస్‌కు ర్యాలీగా వెళ్లారు. ఈసందర్భంగా గిరి ప్రసాద్‌శర్మ మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో జరిగిన అగ్రిగోల్డ్ కుంభకోణం కంటే ధన్వంతరి కుంభకోణం చాలా పెద్దదని, వేలాది మంది బాధితులు ఉన్నారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే జోక్యం చేసుకొని కేసు విచారణ సత్వరమే పూర్తయ్యేలా ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ధన్వంతరి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సీగల్ కేఫ్ చౌరస్తా వద్దఉన్న ధన్వంతరి ఫౌండేషన్ కార్యాలయాన్ని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

దుప్పట్లు పంపిణీ



కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ సలీం ఉద్దీన్ తన మిత్రులతో కలిసి కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపు పరిసర ప్రాంతాల్లో నిరు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఇటీవల చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఆలయాలు, బస్టాపులు, రోడ్ల వెంట పడుకునే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తన వంతు సహాయంగా దుప్పట్లు పంపిణీ చేశానన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి)



చలితీవ్రత పెరగడంతో అనేకమంది నిరాశ్రయులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారికి సీబీఎన్ ఫాలోవర్స్ హైదరాబాద్ టీం సభ్యులు బసవతారకం కేన్సర్ హాస్పటల్ వద్ద 200 రగ్గులు పంపిణీ చేశారు. గతంలో ఆకాల వర్షాల వల్ల నిరాశ్రయులు అయిన ఖమ్మం ప్రజలకు భోజనం ప్యాకెట్లు, బిస్కెట్లు, వాటర్ బాటిల్స్, రగ్గులు, పుస్తకాలు పంపిణీ చేసి తమవంతు సహాయం అందజేసినట్టు సీబీఎన్ ఫాలవర్స్ తెలిపారు.

- హైదర్‌నగర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి)

లింగంపల్లి నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి పుష్పక్ బస్సులు



వివరాలు వెల్లడిస్తున్న డిప్యూటీ ఆర్ఎం కవిత

ఫతేనగర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఆర్టీసీ డివిజన్ పరిధి లింగంపల్లి నుంచి ఎన్‌జీవో కాలనీ వరకు గ్రీన్ ఎలక్ట్రిక్ మెట్రో బస్సులు ఏర్పాటు చేసినట్టు డిప్యూటీ ఆర్ఎం కవి తరూపుల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇవి 216/300 నెంబరుతో ఆపరేట్ అవుతాయని ఆమె తెలిపారు. లింగంపల్లి నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి కొత్తగా పుష్పక్ బస్సులు అందుబాటులోకి తెచ్చినట్టు ఆమె వివరించారు. ఈ బస్సులు లింగంపల్లి నుంచి ఆల్విన్‌క్రాస్ రోడ్డు, హఫీజ్‌పేట్ మీదుగా గచ్చిబౌలీ మీదుగా విమానాశ్రయానికి చేరుకుంటాయని తెలియజేశారు. లింగంపల్లి నుంచి విమానాశ్రయానికి రూ. 300 చార్జి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. లింగంపల్లి నుంచి మొదటి బస్సు ఉదయం 5.45కు, ఆఖరి బస్సు 8.45కు ఉంటుందని ఆమె తెలియజేశారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



కూకట్‌పల్లి డివిజన్‌కు చెందిన మధుగౌడ్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం బిల్లుల పరిహారార్థం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో మంజూరైన రూ.52,500ను లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, సీనియర్ నాయకుడు గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు అందజేశారు.

- హైదర్‌నగర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి)

గంజాయితో తిరుగుతున్న వ్యక్తి అరెస్ట్

బంజారాహిల్స్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): జేబులో గంజాయి పెట్టుకొని తిరుగుతున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఓ వ్యక్తి తన ప్యాంట్ జేబులో గంజాయి పెట్టుకొని తిరుగుతున్నాడని బంజారాహిల్స్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఈనెల 16న కేబీఆర్ పార్కు గేట్ నంబర్ 9 వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అస్సాంకు చెందిన మహ్మద్ మొఫీజుల్ ఇస్లాం అనే వ్యక్తిని తనిఖీ చేయగా పది గ్రాముల గంజాయి ప్యాకెట్ దొరికింది. అతడిని ప్రశ్నించగా నానక్‌రాంగూడ వద్ద గుర్తు తెలియని వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్టు చెప్పాడు. ఇస్లాం ఆరు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి టోలీచౌకిలో ఉంటూ వెల్డింగ్ పని చేస్తున్నాడు. మత్తుకు బానిసై గంజాయి తీసుకుంటున్నట్టు విచారణలో తేలింది. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాయు కాలుష్య నియంత్రణపై వర్క్‌షాప్



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న పీసీబీ సభ్య కార్యదర్శి రవి

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): వాయు కాలుష్యానికి కారణమవుతున్న ప్లాస్టిక్, వ్యవసాయ వ్యర్థాలను బహిరంగంగా కాల్చే పద్ధతులకు స్వస్తి పలికేలా అవగాహనా శిబిరాలు నిర్వహించాలని టీజీపీసీబీ నిర్ణయించింది. ఇందులో భాగంగా 'కాలుష్యాన్ని నియంత్రించే పద్ధతులు, పరికరాల వినియోగం'పై ఐఐటీ నిపుణులు, అర్బన్ లోకల్‌బాడీస్ అధికారులు సిబ్బందితో మంగళవారం పీసీబీ అధికారులు వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముంబై ఐఐటీ ప్రొఫెసర్ అనురాగ్ గార్గ్ మాట్లాడుతూ.. దుమ్ము, పారిశ్రామిక ప్రక్రియలు, పంటలను కాల్చడం, ఘన వ్యర్థాలు, కాలం చెల్లిన వాహనాలు.. తదితర కాలుష్య కారకాలు పర్యావరణంపై తీవ్రమైన ప్రభావం చూపుతాయని అన్నారు. వాయు కాలుష్యాన్ని నియంత్రించే పరికరాలను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. ప్రముఖ పల్మోనాలజిస్ట్ డాక్టర్ నారాయణ్ మాట్లాడుతూ..వాయు కాలుష్య కారకాలు.. పెద్దలతోపాటు శిశువుల ఆరోగ్యంపైనా తీవ్రమైన ప్రభావం చూపుతాయన్నారు. బ్రోంకైటిస్, ఆస్తమా, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆనారోగ్య ప్రమాదాలను కలిగిస్తాయన్నారు. పీసీబీ సభ్య కార్యదర్శి జి.రవి మాట్లాడుతూ.. బహిరంగ దహన పద్ధతుల నియంత్రణపై అవగాహన కల్పించే నిమిత్తం కేంద్రప్రభుత్వం నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టిందన్నారు. వాయు కాలుష్యానికి గల మూలాలను గుర్తించి, బహిరంగ దహనం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వాయు కాలుష్యం అధికంగా ఉన్న నగరాలలో హైదరాబాద్ ఒకటిగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని, రాష్ట్రంలోని సంగారెడ్డి, నల్గొండ నగరాలు కూడా నాన్ అటైన్‌మెంట్ సిటీల పరిధిలోకి వస్తాయన్నారు. వర్క్‌షాప్‌లో నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ కన్సల్టెంట్ సుధీర్, పీసీబీ సైంటిస్టులు దాసరి ప్రసాద్, జయశ్రీ, పట్టణ స్థానిక సంస్థల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

మీ కోసం

మూసాపేట్ సర్కిల్ పారిశుధ్య విభాగం సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణలో సమస్యలుంటే సంప్రదించొచ్చు. రోజూ గల్లీల్లో స్వీపింగ్ చేయకున్నా, ఏ రోజుకు ఆరోజు చెత్త తరలించకపోయినా, రోడ్లు, వీధుల వెంబడి చెత్తాచెదారం పేరుకుపోతున్నా సంబంధిత అధికారులు, సిబ్బందికి తెలియజేవచ్చు. సర్కిల్ పరిధిలో ఎస్ఎఫ్ఏలు (శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్), ఎస్ఆర్‌పీ (శానిటరీ రిసోర్స్ పర్సన్), శానిటరీ జవాన్లు స్పందించకుంటే ఏఎంహెచ్‌వో డా.కార్తీక్- 9154295227లో సంప్రదించవచ్చు.

కేపీహెచ్‌బీకాలనీ డివిజన్ (114)	
శ్రీనివాస్, ఎస్ఆర్‌పీ	- 7995013879
ఎ. ఆంజనేయులు, ఎస్ఎఫ్ఏ	- 8143356037
ఎం. ఆంజనేయులు, ఎస్ఎఫ్ఏ	- 9573256149
బాబురావు, ఎస్ఎఫ్ఏ	- 8885570589
రవిరాజు, ఎస్ఎఫ్ఏ	- 9849056173
కృష్ణ, ఎస్ఎఫ్ఏ	- 9951830101
సి. సత్యనారాయణ, ఎస్ఎఫ్ఏ	- 9908355810
ఎం. సూర్యనారాయణ, ఎస్ఎఫ్ఏ	- 9866496391
ఎం. శివకుమార్, ఎస్ఎఫ్ఏ	- 7330453928
ఎ. లక్ష్మీ పవన్ కుమార్, ఎస్ఎఫ్ఏ	- 8801966882
ఎం. రాములు, ఎస్ఎఫ్ఏ	- 9652482476
బాలాజీనగర్ డివిజన్ (115)	
ఎండీ అహ్మద్, జవాన్	- 9704065183
పి.కుమార్, ఎస్ఎఫ్ఏ	- 9989446138
బి.రమేష్, ఎస్ఎఫ్ఏ	- 9959898994
సాయికుమార్, ఎస్ఎఫ్ఏ	- 7386728670
ఎన్. చిరంజీవి, ఎస్ఎఫ్ఏ	- 9704161858
ఎస్. మహేష్, ఎస్ఎఫ్ఏ	- 7989459595
ఎం. నాగరాజు, ఎస్ఎఫ్ఏ	- 7730059961
పి. వెంకటేష్, ఎస్ఎఫ్ఏ	- 7207353228
ఇ. వీరస్వామి, ఎస్ఎఫ్ఏ	- 9502319603
హెచ్. నరసింహా, ఎస్ఎఫ్ఏ	- 9640467886
అల్లాపూర్ డివిజన్ (116)	
సీహెచ్ కిష్టయ్య, జవాన్	- 9398849487
సురేష్, ఎస్ఆర్‌పీ	- 9502603231
కె. రవి, ఎస్ఎఫ్ఏ	- 9542563977
ఎ. అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఏ	- 9701449586
డి. నరేందర్, ఎస్ఎఫ్ఏ	- 9885600534
పి. సురేష్, ఎస్ఎఫ్ఏ	- 9848179608
ఎ. నరసింహా, ఎస్ఎఫ్ఏ	- 8096964503
మూసాపేట్ డివిజన్ (117)	
ముకేష్, జవాన్	- 9177512335
జి. యాదగిరి, జవాన్	- 9948492997
వై. నాగేందర్, ఎస్ఎఫ్ఏ	- 9392257020
ఎ. శివం, ఎస్ఎఫ్ఏ	- 8008299945
ఎండీ రియాజ్ పాషా, ఎస్ఎఫ్ఏ	- 9393866618
బి. శరత్, ఎస్ఎఫ్ఏ	- 7981208241
కె. నాగరాజు, ఎస్ఎఫ్ఏ	- 9704093413
కె. సంజీవ్ కుమార్, ఎస్ఎఫ్ఏ	- 9885666530
ఫతేనగర్ డివిజన్ (118)	
టి. బాబు, జవాన్	- 8686888004
డి. పోచయ్య, జవాన్	- 9849908280
కె. మల్లికార్జున, ఎస్ఎఫ్ఏ	- 9866907757
ఎస్. రవి, ఎస్ఎఫ్ఏ	- 9502361361
మల్లేష్, ఎస్ఎఫ్ఏ	- 9100913418
ఎం. శ్యాం కుమార్, ఎస్ఎఫ్ఏ	- 9866017094
సుభాష్ చంద్రబోస్, ఎస్ఎఫ్ఏ	- 7801040537
పి. అశోక్ రుబేన్, ఎస్ఎఫ్ఏ	- 8555099957
ఇ. రవి, ఎస్ఎఫ్ఏ	- 9959073653
ఉప్పలయ్య, ఎస్ఎఫ్ఏ	- 7893722596
రామయ్య, ఎస్ఎఫ్ఏ	- 8801966882
ఎ. దర్గయ్య, ఎస్ఎఫ్ఏ	- 9963120351
ఎస్. రవికుమార్, ఎస్ఎఫ్ఏ	- 8074043604

ఇళ్ల కోసం వివరాలు నమోదు చేసుకోవాలి

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



మియాపూర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల కోసం మొబైల్ యాప్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. ఇళ్లు లేని పేదవారి కోసం ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతోందన్నారు. ఈ నెల 31వ తేదీతో ఈ ప్రక్రియ పూర్తవుతుందని, 550మందికి ఒక సర్వేయర్ ఉంటారని తెలిపారు. పేదవారి కల ఇందిరమ్మ ఇల్లు, వారికి భారం కాకుండా ప్రభుత్వం అన్ని రకాల నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ అధికారులు వెళ్లి ప్రజల వినతులను స్వీకరిస్తున్నారని, అలాగే ఎవరైతే సొంత స్థలంలో నివాసం ఉంటున్నారో వారి ఇంటి ఫొటో తీసి యాప్‌లో నమోదు చేస్తారని తెలిపారు. ఎవరి ఇల్లును వారు నిర్మించుకునేలా ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని ఆయన పేర్కొన్నారు. దీనిని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులను నిర్మించుకునే వారికి అందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఎమ్మెల్యే తెలిపారు.

రోడ్డు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఉషా ముళ్లపూడి రహదారిలో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను మంగళవారం కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో గడువులోగా రోడ్డు పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానికులు సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

శైవక్షేత్రాల్లో మార్గశిర ఆరుద్ర పూజలు



భెల్‌కాలనీ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఏడాదికోసారి నిర్వహించే మార్గశిర మాస ఆరుద్ర నక్షత్రం పూజలు ఘనంగా జరిగాయి. శేరిలింగంపల్లి, బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీల్లోని శివాలయాల్లో నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలను నిర్వహించారు. భెల్ టౌన్‌షిప్‌లో గల శివాలయంలో నిత్య అభిషేకాలతో పాటు యోగేశ్వరుడికి విశేష పంచామృతాభిషేకం చేశారు. సాయంత్రం స్వామివారికి అర్చన, అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన నిర్వహించారు.

పార్కు స్థలాన్ని కాపాడాలని వినతి



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న భాస్కర్‌రెడ్డి

గచ్చిబౌలి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): అంజయ్యనగర్ లేఅవుట్‌లో ఉన్న ఎకరంన్నర పార్కు స్థలం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు సోమవారం సర్కిల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, ఉపకమిషనర్ ముకుందరెడ్డి టౌన్‌ప్లానింగ్ ఏసీపీలను కలిసి పలు వివరాలను అందించారు. పార్కు స్థలం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు అధికారులు ఇచ్చిన ఇంటి నంబర్లను రద్దు చేయాలని కోరారు.

హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు

అంజయ్యనగర్ ఏపీహెచ్‌పీ ప్రభుత్వ లేఅవుట్‌లో రూ. వంద కోట్ల విలువ గల ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. అంజయ్యనగర్‌లోని సర్వే నంబర్ 134, 135, 136లలో ఉన్న భూమి ప్రభుత్వం అధీనంలో ఉందని, ప్రహరీగోడ, బోర్డు ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కొందరు అధికారులు నకిలీ పట్టాలతో రిజిస్ట్రేషన్ చేసి పలువురికి అనుమతులను ఇస్తున్నారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

రోడ్లపై పార్కింగ్.. ట్రాఫిక్ జాం..

పట్టించుకోని ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు



మియాపూర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి) : మియాపూర్ ఎక్స్‌రోడ్డు సంత నుంచి మెట్రోస్టేషన్ వరకు జాతీయ రహదారికి ఇరువైపులా ఫర్నిచర్, చిరు వ్యాపారులు జోరుగా సాగుతున్నాయి. ఇక్కడికి కొనుగోలు చేసేందుకు వచ్చే వారు రోడ్డుపైనే గంటల తరబడి వాహనాలను పార్కు చేయడంతో రోడ్లు ఇరుకుగా మారుతున్నాయి. దీంతో నిత్యం కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్‌జాం అవుతోంది. కేవలం 15 నిమిషాల ప్రయాణానికి గంటల తరబడి రోడ్లపైనే ఉండాల్సి వస్తోంది. దీనిపై ఐదేళ్లుగా జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, రెవెన్యూ అధికారులకు స్థానికులు, వాహనదారులు ఫిర్యాదు చేస్తున్నా ఎవరూ చర్యలు తీసుకోవడం లేదు.

✦ మియాపూర్ బొల్లారం ఎక్స్‌రోడ్డు నుంచి మెట్రోవరకు వాకింగ్ కోసం కట్టిన ఫుట్‌పాత్‌లపైనే కిలోమీటర్ల కొద్దీ ఫర్నీచర్ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇక్కడే వారంతపు సంత, బస్టాప్‌లు ఉండడంతో ప్రభుత్వం, ప్రైవేటు బస్సులు నిలపబడం, ప్రయాణికులు నిత్యం రద్దీగా ఉండడంతో జాతీయ రహదారి సైతం కిలోమీటర్ మేర ఆక్రమణకు గురైంది. ఈ విషయంపై గతంలో ఫిర్యాదులు అందుకున్న ఎమ్మెల్యేగాంధీ శేరిలింగంపల్లి రెవెన్యూ, ట్రాఫిక్ అధికారులతో కలిసి ఫుట్‌పాత్‌పై ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఇది కొద్దికాలం మాత్రమే కొనసాగింది. మళ్లీ ఫెన్సింగ్ తొలగించి వ్యాపారాలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

✦ మరోపక్క 9 గంటల నుంచే జాతీయ రహదారిపై మియాపూర్, హైదర్‌నగర్, లింగంపల్లి వరకు బస్సులను పార్కింగ్ చేసి ప్రయాణికులను ఎక్కించుకోవడంతో ట్రాఫిక్ భారీగా స్తంభిస్తోంది. మియాపూర్ ఆల్విన్‌కాలనీ మైత్రినగర్ కమాన్ నుంచి ప్రణమ్ హాస్పటల్ వరకు సాయంత్రం 6 నుంచి రాత్రి 12గంటల వరకు కొనసాగే మొబైల్ టిఫిన్ సెంటర్లు రోడ్డుపైనే ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ జాం అవుతోంది. దీంతో ప్రయాణికులు, వాహనదారుల, స్థానిక కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. మియాపూర్ ఎక్స్‌రోడ్డు నుంచి ఫుట్‌పాత్‌లను, రోడ్డులను ఆక్రమించి ఏర్పాటు చేసిన చిరు వ్యాపారుల నుంచి చోటమోట నాయకులు, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ కిందిస్థాయి సిబ్బంది లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించాలని కౌన్సెలింగ్ నిర్వహించి వారికి స్థలం చూపించి ఏర్పాటు చేసుకోవాలని సూచించినా ప్రయోజనం లేదు.



మియాపూర్ ఎక్స్‌రోడ్డు సంతనుంచి మెట్రోస్టేషన్ వరకు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి కొనసాగుతున్న ఫర్నిచర్ వ్యాపారం

ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాం



మియాపూర్ బొల్లారం ఎక్స్‌రోడ్డు నుంచి మెట్రోస్టేషన్ వరకు ఫుట్‌పాత్ ఆక్రమణలు, బస్టాప్‌లు, టిఫిన్‌సెంటర్లు, వాహనాల అక్రమ పార్కింగ్‌పై ఇప్పటికే మూడుసార్లు జీహెచ్ఎంసీ యంత్రాంగానికి ఫిర్యాదు చేశాం. ఇక్కడ ట్రాఫిక్ సమస్య మాట వాస్తవమే. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాం. జీహెచ్ఎంసీ, లాఅండర్ ఆర్డర్ పోలీసుల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తాం. అదేవిధంగా ట్రాఫిక్ సిబ్బంది ఫుట్‌పాత్ వ్యాపారుల దగ్గర డబ్బులు తీసుకుంటున్నామనేది అవాస్తవం. ఇలా ఏదైన ఉంటే ఫిర్యాదు చేయాలి. రోడ్లపై పార్కింగ్ చేసిన వారిపై 800పైగా కేసులు నమోదు చేశాం.

\- ప్రశాంత్, మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

ట్రాఫిక్ జాంతో ఇబ్బంది పడుతున్నాం



మియాపూర్ బొల్లారం ఎక్స్‌రోడ్డు నుంచి మెట్రోస్టేషన్ వరకు ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలతో నిత్యం ట్రాఫిక్‌తో నరకయాతన పడుతున్నాం. ట్రాఫిక్ జాంతో 15 నిమిషాల ప్రయాణానికి గంట సమయం పడుతోంది. ఫర్నిచర్ కొనుగోలు చేసే వారి వాహనాలతో పాటు ఫర్నిచర్‌ను తరలించేందుకు వచ్చే ఆటోలతో రోడ్డు కుచించుకుపోతుంది. అధికారులు స్పందించి రోడ్డుపై ట్రాఫిక్‌జాంలు కాకుండా చర్యలు తీసుకోవాలి.

\- ఎస్.శంకర్, మియాపూర్

ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తాం



ట్రాఫిక్ సమస్యకు అడ్డువస్తున్న వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించి త్వరలోనే సిబ్బంది లా అండ్, ట్రాఫిక్ పోలీసులతో కలిసి ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తాం. దీనిపై గతంలో కూడా వ్యాపారులకు అవగాహన కల్పించాం. ఫుట్‌పాత్‌పై వ్యాపారాలపై ఉన్నతాధికారులతో చర్చించాం. ఆల్విన్‌కాలనీ మైత్రినగర్ కమాన్ నుంచి ప్రణమ్ హాస్పటల్ వరకు ఫుట్‌పాత్‌లపై ఉన్న టిఫిన్ సెంటర్లును తొలగిస్తాం.

\- మోహన్‌రెడ్డి, ఉపకమిషనర్, చందానగర్

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

హైదర్‌నగర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ భాగ్యనగర్ కాలనీలో పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మంగళవారం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, వరదనీటి కాల్వను నిర్మించాలని, కాలనీలో ట్రాఫిక్ ఇబ్బందులను పరిష్కరించాలని, మంచినీటి వ్యవస్థను మెరుగు పరచాలని గాంధీని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పాదయాత్ర చేయడం జరిగిందని, కాలనీలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అలాగే పూర్తిస్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అదేవిధంగా వరదనీరు నిల్వకుండా చూస్తామని, మంచి నీటి వ్యవస్థను మెరుగు పరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● ఆల్విన్‌కాలనీ డివిజన్ ఆల్విన్‌కాలనీ ఫేజ్-1 కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఎన్నుకున్న కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రతినిధులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసి కాలనీ అభివృద్ధికి కృషిచేయాలని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



భాగ్యనగర్ కాలనీలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, అధికారులతో కలిసి పాదయాత్ర చేస్తూ, సమస్యలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

కనులపండువగా సీతారాముల కల్యాణం

భెల్‌కాలనీ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): శ్రీరామ నామస్మరణలు, మేళతాళాలు..మంగళవాయిద్యాల నడుమ సీతాసమేత రామచంద్రస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. మార్గశిరమాసం పునర్వసు నక్షత్రం సందర్భంగా ఎంఐజీకాలనీలోని రామాలయంలో మంగళవారం స్వామివారికి విశేషపూజలు జరిగాయి. ప్రతినెల పునర్వసు నక్షత్రం సందర్భంగా జరిగే కల్యాణం కనులపండువగా నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి దంపతులు కల్యాణ వేడుకలో పాల్గొని స్వామివారికి పరిణయ వేడుకను వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న సాయిబాబా

రాయదుర్గం,డిసెంబర్17(ఆంధ్రజ్యోతి): రాయదుర్గం లోని హుస్సేనీ షావలి దర్గాలో జరుగుతున్న ఉర్సు ఉత్సవాల్లో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇమ్రాన్, అక్బర్, ఆజీమ్, లాయక్ ఖాన్, మొహ్మద్ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస తిరుప్పావై ఉత్సవాలు



రామాలయంలో ప్రవచనాలు వినిపిస్తున్న వోలేటి రవికుమార్‌చార్య స్వామి

భెల్‌కాలనీ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాసం సందర్భంగా నెల రోజుల పాటు నిర్వహించే ధనుర్మాస తిరుప్పావై మహోత్సవాలు భెల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయం, మురళీకృష్ణ ఆలయం, లక్ష్మీనరసింహస్వామి ఆలయం, ఎంఐజీ రామాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. వెంకటేశ్వర, యోగేశ్వర దేవస్థానంలోని గోదాదేవి అమ్మవారి ఆలయంలో ధనుసంక్రమణం ఆరంభం సందర్భంగా ధనుర్మాస తిరుప్పావై ఉత్సవాలను వైభవంగా ప్రారంభించారు. ఉదయం నిత్య పూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు ఘనంగా జరిగాయి. భెల్ ఎంఐజీ కాలనీలోగల రామాలయంలో ఉదయం గోదా శ్రీకృష్ణుల ఆరాధన, తిరుప్పావై అనుసంధానం తదితర విశేష పూజలను నిర్వహించారు. సాయంత్రం డాక్టర్ వోలేటి రవికుమార్‌చార్య ప్రవచనాలను వినిపించారు.

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

భెల్‌కాలనీ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మానసిక వత్తిడిని తొలగించుకుని చదువుపై దృష్టి సారించాలని శేరిలింగంపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ జి.రవీందర్ సూచించారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని కాలేజీలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు మానసిక వత్తిడి జయించే విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడంతో మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో యోగాసనాలు చేయించి వత్తిడిని జయించేందుకు సూచనలిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

హైదర్‌నగర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనానికి మరో ద్విచక్రవాహనం వేగంగా వచ్చి ఢీ కొట్టడంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శ్రీలతరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా కారంపూడికి చెందిన మున్నంగి మధుసూదన్ పవన్‌కుమార్ రెడ్డి(26) ప్రైవేట్ ఉద్యోగి. ఇతను కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-6లోని ఓ హాస్టల్‌లో ఉంటున్నాడు. మధుసూదన్ సోమవారం రాత్రి 11గంటల సమయంలో ద్విచక్రవాహనంపై గోకుల్‌ప్లాట్స్ వైపు నుంచి కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-9 రోడ్డులో వస్తుండగా మరో ద్విచక్రవాహనం (ఏపి39 ఆర్ఎక్స్7870)పై వేగంగా వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి ఢీ కొట్టాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన మధుసూదన్ సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.

అయ్యప్ప ఆలయానికి బియ్యం అందజేత

చందానగర్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): చందానగర్ పీజేఆర్ ఎన్‌క్లేవ్‌లోని అయప్పస్వామి ఆలయంలో జరుగుతున్న నిత్యఅన్నదానం కోసం మిరియాల రాఘవ ట్రస్ట్ భారీ వితరణ చేసింది. ట్రస్ట్ ద్వారా 18 వందల కేజీల బియ్యాన్ని మిరియాల ప్రీతమ్ ఆలయ గురుస్వామి ప్రసాద్ గురుస్వామికి అందచేశారు. ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలుపుతూ నిత్యఅన్నం నిర్వహిస్తున్న అయప్పస్వామి దేవాలయ గురుస్వామి సేవలను గొనియాడారు.



నానక్‌రామ్‌గూడలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న సాయిబాబా



మియాపూర్‌లో కిరణ్‌యాదవ్



చందానగర్‌లో శ్రీనివాస్‌రావు తదితరులు

లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ నిరసన

రైతులకు మద్దతుగా కార్యక్రమాలు

లగచర్ల రైతులను రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేసి వేధింపులకు పాల్పడడంపై బీఆర్ఎస్ నిరసనలు చేపట్టింది. రైతులకు మద్దతుగా నియోజకవర్గంలో పలు కార్యక్రమాలను చేపట్టింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు నేతలు, కార్యకర్తలు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

రాయదుర్గం, డిసెంబర్17(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పిలుపు మేరకు లగచర్ల రైతులకు మద్దతుగా మంగళవారం గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా నాయకులు, కార్యకర్తలతో కలిసి నానక్‌రామ్‌గూడలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. చందానగర్‌లో, మసీదుబండలో, మియాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు మారబోయిన రవి యాదవ్, కిరణ్ యాదవ్‌ల ఆధ్వర్యంలోనూ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. రైతులపై కేసులు పెట్టి, చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చెన్నం రాజు, జంగయ్య యాదవ్, దార్గుపల్లి నరేష్, సతీష్ ముదిరాజ్, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు చేసిన రైతులను విడుదల చేయాలి

హైదర్‌నగర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): లగచర్ల రైతులపై జరిగిన దాడికి అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రాలు అందజేశారు. వివేకానందనగర్ రిక్షాపుల్లర్స్ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి కార్పొరేటర్ రోజాదేవి, హైదర్‌నగర్‌లో మాజీ కార్పొరేటర్ రంగారావు పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్నారు. జైళ్లలో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు నిరసనగా రైతన్నలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, జగదీష్‌గౌడ్, యశ్వంత్, ప్రవీణ్, సతీష్‌కుమార్, కిరణ్, సత్యనారాయణ, లక్ష్మణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

● ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సతీష్‌రావు ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అక్రమంగా అరెస్టు చేసిన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రిక్షా పుల్లర్స్ కాలనీలో కార్పొరేటర్ రోజాదేవి

ఇళ్ల మధ్య చెత్త

- ప్రజల బాధ్యతారాహిత్యం
- పట్టించుకోని పారిశుధ్య సిబ్బంది

షాపూర్‌నగర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): సూరారం, గాజులరామారం డివిజన్లలోని సంజయ్‌గాంధీనగర్, న్యూషాపూర్‌నగర్, కళావతినగర్, నెహ్రూనగర్, మార్కెండేయనగర్, రాజీవ్‌గాంధీనగర్, శివాలయనగర్, హనుమాన్‌నగర్, హెచ్‌ఏఎల్‌కాలనీ, ఆదర్శనగర్ తదితర ప్రాంతాల్లో ఇళ్ల మధ్య చెత్త గుట్టలుగా పేరుకుపోతోంది. స్థానికులు చెత్తను చెత్తడబ్బాలు, చెత్త సేకరించే ఆటో ట్రాలీల్లో వేయకుండా ఖాళీస్థలాల్లో పడవేస్తుండటంతో పారిశుధ్యం అస్తవ్యస్థంగా మారుతోంది.

పారిశుధ్య కార్మికులు రోడ్లు శుభ్రం చేస్తున్నారే తప్ప, ఇళ్ల మధ్య పేరుకుపోయిన చెత్తను తొలగించడాన్ని విస్మరించడంతో ఈ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇళ్ల మధ్య చెత్తవేయకుండా అధికారులు ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలి. ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తే వారికి జరిమానాలు విధించడం, చెత్త పడవేస్తుండగా చూసినవారు ఫిర్యాదు చేయ డం లాంటివి చేయాలి. ప్రభుత్వం స్వచ్ఛ నగరాభివృద్ధికి కృషిచేస్తుంటే ప్రజ లు బాధ్యతారాహితంగా వ్యవహరిస్తూ దోమలు, ఈగల అభివృద్ధికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సహకరిస్తున్నారన్నది వాస్తవం. ప్రజల్లో అవగాహన పెరిగి చెత్తను చెత్తబండ్లలో వేస్తేనే స్వచ్ఛ హైదరాబాద్ సాధ్యమవుతుంది.


రోడ్డు పక్కనే పడవేసిన చెత్త


హెచ్‌ఏఎల్ కాలనీలో ఇళ్ల మధ్య పేరుకుపోయిన చెత్త

చర్యలు తీసుకోవాలి



ఖాళీ స్థలాల్లో, రోడ్ల పక్కన చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలి. కొందరు ఇళ్లలోని చెత్తను కవర్లలో తీసుకొచ్చి బహిరంగ ప్రదేశాల్లో వేస్తుండటంతో, రోడ్ల పక్కన చెత్తపేరుకుపోయి పారిశుధ్యం అస్తవ్యస్థంగా మారుతుంది.

- భాస్కర్, హనుమాన్‌నగర్

చెత్తవేస్తే ఫైన్ వేయాలి



ఖాళీ స్థలాల్లో, రోడ్లపక్కన చెత్తవేసేవారిని గుర్తించి చలానాలు విధించాలి. అధికారులు చెత్తవేసేవారిని గుర్తించి అవగాహన కల్పించడంతో పాటు జరిమానాలు విధించాలి. స్వచ్ఛ నగరం సాధనకు ప్రతిఒక్కరూ సహకరిస్తేనే ఇది సాధ్యపడుతుంది.

- చంద్రమ్మ, రాజీవ్‌గాంధీనగర్

జనావాసాల్లో గోదాములు!

భారీ వాహనాల రాకపోకలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పెద్ద కాలనీల్లో ఒకటిగా పద్మానగర్ ఫేజ్-2 ఉంది. ఇక్కడ సుమారు వెయ్యి ప్లాట్ల వరకు ఉంటాయి. ఇది పూర్తిగా రెసిడెన్షియల్ జోన్ పరిధిలోకి వస్తుంది. అయితే ఇక్కడ రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని భారీ భవన నిర్మాణాలు చేపడుతున్నారు. అలాగే ఖాళీ ప్లాట్లలో షెడ్లు నిర్మించడం, అందులో పరిశ్రమలు, గోదాములను నిర్వహిస్తున్నారు. కాలనీలో 80 శాతం వరకు నివాసాలు ఉంటున్నారు. మిగతా 20 శాతంలో భారీ భవనాలు, షెడ్లలో గోదాములు, ఇంజనీరింగ్ పరిశ్రమలను నిర్వహిస్తున్నారు. ఈ గోదాములకు సమయ పాలన లేకుండా సరుకులతో భారీ వాహనాలు వచ్చిపోతుండటంతో రాత్రి సమయంలో శబ్దాలకు స్థానికులు నిద్రలేమికి గురవుతున్నారు. అదే సమయంలో పగలు కూడా కొన్ని పరిశ్రమల నుంచి వచ్చే పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని పలువురు తెలుపుతున్నారు.

పన్నుల ఎగనామం

ఇక్కడ ప్రతి ప్లాటుకు ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకుని, భారీ భవనాలు, భారీ గోదాములను నిర్మిస్తున్నారు. కానీ వీరు చెల్లించేది మాత్రం పూర్తిగా రెసిడెన్షియల్ పన్నులే. ఇలా ప్రభుత్వానికి రావాల్సిన నిధులకు గండి కొడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పన్నులు చెల్లించే సమయంలో సంబంధిత అధికారులకు కొంత ముట్టచెబుతూ కేవలం నివాసాలుగానే పన్నులు చెల్లిస్తున్నారన్న విమర్శలూ లేకపోలేదు. అధికారులు కూడా మిన్నకుండి పోవడం ఈ విమర్శలకు ఊతమిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అనుమతులులేని గోదాములు, షెడ్లను తరలించాలని, పరిశ్రమలను మరో ప్రదేశానికి తరలించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

ఈ విషయంపై కుత్బుల్లాపూర్ డివిజన్ పట్టణ ప్రణాళికా విభాగం అధికారి రమేష్‌ను వివరణ కోరగా పద్మానగర్ ఫేజ్-2లో ఉన్న అన్నింటికి కేవలం రెసిడెన్షియల్ అనుమతులు మాత్రమే ఉన్నాయని తెలిపారు. నిబంధనలు లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు.


నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఓ గోదాము


అనుమతులు లేకుండా వెలిసిన షెడ్డులో నిర్వహిస్తున్న వర్క్‌షాపు

తాగునీరు అందించేందుకు కృషి చేస్తా



కొంపల్లి మున్సిపల్‌లో తాగునీటిని అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని హెచ్‌ఎండబ్ల్యూఎస్ డీజీఎం త్రినాధ రావు అన్నారు. నూతనంగా నిర్మించిన 20 లక్షల ఎంఎల్ వాటర్ ట్యాంక్ ద్వారా మున్సిపాలిటీలోని అన్ని కాలనీలకు నీటి సరఫరా అందిస్తున్నామన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నామన్నామని మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో మాట్లాడారు. - పేట్ బషీరాబాద్

ఇంటర్వ్యూ

- **కొంపల్లి పరిధిలో ఎన్ని నీటి కనెక్షన్‌లున్నాయి?**
  మొత్తం 4500 నీటి కనెక్షన్‌లతో పాటు 185 కమర్షియల్ నీటి కనెక్షన్‌లున్నాయి.
- **మున్సిపల్‌లో ఉచిత నీటి కనెక్షన్‌లున్నాయా?**
  ఉచిత నీటి కనెక్షన్‌లు లేవు. గేటెడ్ కమ్యూనిటీలు, విల్లాలు, కాలనీలు, బల్క్ పేమెంట్‌తోనే నీటి సరఫరా చేస్తున్నామని చెప్పారు.
- **ఎన్నిరోజులకోసారి తాగునీరు సరఫరా చేస్తున్నారు?**
  రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు.
- **నీటి బిల్లులు సక్రమంగా వసూళ్లు అవుతున్నాయా?**
  నీటి బిల్లులు రూ. 40 లక్షలు వసూళ్లు అయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో పెండింగ్ ఉన్నాయి. వాటిని కూడా సిబ్బందితో వసూళ్లు చేస్తున్నాం.

కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా

పేట్ బషీరాబాద్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపాలిటీలోని గ్రామపంచాయతీ హయాంలో నిర్మించిన వాటర్ ట్యాంక్, సంప్‌లు, ప్రహరీగోడ, సుమారు రూ.10లక్షలతో ఏర్పాటు చేసిన జిమ్‌ను జేసీబీతో నేలమట్టం చేస్తున్నారు. ఈ విషయమై స్థానికులు ఎందుకు కూలుస్తున్నారని అధికారులను అడుగగా ఆ విషయం తమకు తెలియదని చెబుతుండటం గమనార్హం. శిథిలావస్థలో ఉన్న నివాసాలను కూల్చాలంటేనే ఉన్నతాధికారుల అనుమతులు తప్పనిసరి. ప్రజాధనంతో నిర్మించిన వాటిని ఎలా కూల్చుతున్నారోనని స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. మున్సిపల్‌లో తీర్మానం చేసిన తర్వాతనే అందరి ఆమోదం మేరకు కూల్చివేయాలే కానీ ఆగమేఘాల మీద వీటిని కూల్చివేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా ఓ ప్రజాప్రతినిధి ఒంటెద్దు పోకడలకు నిదర్శనమని, ఆయన ఏకపక్ష నిర్ణయాలతో ఇంకెన్ని కోట్లు వృథా అవుతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై కమిషనర్ శ్రీహరి అడగ్గా హెచ్‌ఎండబ్ల్యూఎస్ డీజీఎం త్రినాధరావు దృష్టికి తెసుకువెళ్లానని తెలిపారు. డీజీఎం త్రినాధరావును వివరణ కోరగా పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కూల్చివేసిన వారిపై ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.


వృథాగా పడేసిన జిమ్ సామగ్రి


ఎక్సకవేటర్ సహాయంతో సంపును కూల్చివేస్తున్న దృశ్యం


కంపెనీ యాజమాన్యం, కార్మిక నాయకులతో కూన శ్రీశైలంగౌడ్

కార్మిక యూనియన్ అధ్యక్షుడి ఎన్నిక

జీడిమెట్ల, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడు కృషిచేస్తానని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. నవాబ్‌పేట్ ప్రాంతంలోని ఫ్లెమింగ్ లేబొరేటరీస్ పరిశ్రమ కార్మిక యూనియన్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం ఆయన పరిశ్రమను సందర్శించారు. కంపెనీ యాజమాన్యం, కార్మికులతో సమావేశమై కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. యాజమాన్యంతో చర్చించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. కార్మికులు, యాజమాన్యాలు సఖ్యతగా ఉన్నప్పుడే పరిశ్రమలో ఉత్పత్తి పెరిగి కంపెనీలు లాభాల్లో నడుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ టి.వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మైసయ్య, దయాకర్, ఎస్.వి.సుబ్బారావు, బి.లక్ష్మణ్‌రావు, వెంకన్న, నర్సయ్య పాల్గొన్నారు.


చెరుకుపల్లికాలనీలో రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ నీరు

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

కుత్బుల్లాపూర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని చెరుకుపల్లి కాలనీ, అంబేడ్కర్‌నగర్ సరిహద్దులోని మ్యాన్‌హోల్ నుంచి నిత్యం డ్రైనేజీ మురుగునీరు లీకవుతోందని, దీంతో దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు తెలిపారు. ఈ డ్రైనేజీ లీకేజీలను అరికట్టాలని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

గార్డెన్స్ స్థలంలో యూఎల్‌సీ బోర్డు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల గ్రామంలోని సర్వే నంబర్ 48లో రెవిన్యూ అధికారులు సోమవారం బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులకు స్థల యజమానులుగా చెప్పుకుంటున్న వారిమధ్య కాసేపు వాగ్వివాదం జరిగింది. మా వద్ద భూమికి సంబంధించిన పత్రాలు ఉన్నాయని వారు చెప్పడంతో, అధికారులు కుత్బుల్లాపూర్ రెవిన్యూ అధికారులకు చూపించాలని స్పష్టం చేశారు. 44వ నంబర్ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న జీడిమెట్ల గ్రామంలో కోట్లాది రూపాయల విలువ చేసే దాదాపు ఎకరం స్థలంలో గత కొన్ని దశాబ్దాలుగా ఉన్న సరోజిని గార్డెన్‌ను తొలగించి బహుళ అంతస్తుల భవన నిర్మాణానికి రంగం చేస్తున్నారు. ఈ విషయాన్ని స్థానికులు సర్వే నంబర్ 48లో అర్బన్ ల్యాండ్ సీలింగ్(యూఎల్‌సీ) ఉందని అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కుత్బుల్లాపూర్ తహసీల్దార్ రహమాన్‌ను వివరణ కోరగా బుధవారం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సర్వే నిర్వహిస్తామన్నారు. యూఎల్‌సీ ల్యాండ్ ఉన్నట్లు తేలితే స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారుల సూచనమేరకు ముందుకెళ్తామన్నారు.


రెవిన్యూ అధికారులు పాతిన బోర్డు

రైతులకు మద్దతుగా బీఆర్‌ఎస్ నిరసన

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): లగచర్ల రైతులపై ప్రభుత్వం నిరంకుశంగా, పాశవికంగా థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ కేసులను పెట్టడాన్ని నిరసిస్తూ బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. దీనిని పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం, జగద్గిరిగుట్ట, రంగారెడ్డినగర్, సూరారం, సుభాష్‌నగర్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, దుండిగల్, నిజాంపేట, ప్రగతినగర్ ప్రాంతాలలో డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వినతిపత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వం రైతులపై మోపుతున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని, లేదంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, యువజన సంఘాలు, మహిళలు పాల్గొన్నారు.


గాజులరామారంలో అంబేడ్కర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


ప్లాస్టిక్ కవర్‌తో కూడిన ఆహారాన్ని తింటున్న పశువులు

ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రాణులకు ముప్పు

షాపూర్‌నగర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వ్యర్థాలతో మూగజీవుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని పర్యావరణ ప్రేమికుడు, సామాజికవేత్త కోలా రవిందర్ ముదిరాజ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేయడం వల్ల పశువులు వాటిని తినడంతో వాటి పేగుల్లో కిలోల కొద్ది ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి కొన్నాళ్ళకు మృత్యువాత పడుతున్నాయన్నారు. ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని పలుమార్లు అధికారులకు, ప్రభుత్వానికి విన్నవించినా పెడచెవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాని కలిగించే ప్లాస్టిక్‌ను తక్షణమే నిషేధించాలన్నారు.


బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న పి.సతీష్ సాగర్

పేద విద్యార్థులను ఆదుకోవడమే లక్ష్యం : సతీష్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను ఆదుకోవడమే తమ ఫౌండేషన్ లక్ష్యమని సంకల్ప ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, బీజేపీ ఓబీసీ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సతీష్ సాగర్ అన్నారు. కొంపల్లి, దూలపల్లి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలు, బ్యాగ్‌లు, బూట్లను బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ ఎస్ మల్లారెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముందు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు సరితారావు, శివాజీరావు, జనార్ధన్‌రెడ్డి, మధు, గోపాల్ రెడ్డి,మాధురి, మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాయు కాలుష్య నియంత్రణపై వర్క్‌షాప్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): వాయు కాలుష్యానికి కారణమవుతున్న ప్లాస్టిక్, వ్యవసాయ వ్యర్థాలను బహిరంగంగా కాల్చే పద్ధతులకు స్వస్తి పలికేలా అవగాహనా శిబిరాలు నిర్వహించాలని టీజీపీసీబీ నిర్ణయించింది. ఇందులో భాగంగా 'కాలుష్యాన్ని నియంత్రించే పద్ధతులు, పరికరాల వినియోగంపై ఐఐటీ నిపుణులు, అర్బన్ లోకల్‌బాడీస్ అధికారులు సిబ్బందితో మంగళవారం పీసీబీ అధికారులు వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముంబై ఐఐటీ ప్రొఫెసర్ అనురాగ్ గార్గ్ మాట్లాడుతూ.. దుమ్ము, పారిశ్రామిక ప్రక్రియలు, పంటలను కాల్చడం, ఘన వ్యర్థాలు, కాలం చెల్లిన వాహనాలు.. తదితర కాలుష్య కారకాలు పర్యావరణంపై తీవ్రమైన ప్రభావం చూపుతాయన్నారు. వాయు కాలుష్యాన్ని నియంత్రించే పరికరాలను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. ప్రముఖ పల్మోనాలజిస్ట్ డాక్టర్ నారాయణ్ మాట్లాడుతూ.. వాయు కాలుష్య కారకాలు.. పెద్దలతోపాటు శిశువుల ఆరోగ్యంపైనా తీవ్రమైన ప్రభావం చూపుతాయన్నారు. బ్రోంకైటిస్, ఆస్తమా, క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్య ప్రమాదాలను కలిగిస్తాయన్నారు. పీసీబీ సభ్య కార్యదర్శి జి.రవి మాట్లాడుతూ.. బహిరంగ దహన పద్ధతుల నియంత్రణపై అవగాహన కల్పించే నిమిత్తం కేంద్రప్రభుత్వం నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టిందన్నారు. వాయు కాలుష్యానికి గల మూలాలను గుర్తించి, బహిరంగ దహనం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వాయు కాలుష్యం అధికంగా ఉన్న నగరాలలో హైదరాబాద్ ఒకటిగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని, రాష్ట్రంలోని సంగారెడ్డి, నల్గొండ నగరాలు కూడా నాన్ అటైన్‌మెంట్ సిటీల పరిధిలోకి వస్తాయన్నారు. వర్క్‌షాప్‌లో నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ కన్సల్టెంట్ సుధీర్, పీసీబీ సైంటిస్టులు దాసరి ప్రసాద్, జయశ్రీ, పట్టణ స్థానిక సంస్థల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.


వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న పీసీబీ సభ్య కార్యదర్శి రవి

ప్రమాదాల మధ్య ప్రయాణం

- గుంతలు పడ్డ రోడ్డు
- పట్టించుకోని పాలకులు

నిజాంపేట్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధి రాజీవ్ గాంధీనగర్, సత్యం హైట్స్ ఎదురుగా ఉన్న రోడ్డు పూర్తిగా గుంతలుమయంగా మారింది. ఈ గుంతల వల్ల రాకపోకలు సాగించే వాహనదారులు, పాదాచారులు ప్రమాదాల బారినపడుతున్నారు. సత్యం హైట్స్ ఎదురుగా రహదారికి ఇరువైపులా నీరు నిల్వ ఉండటం, సత్యం హైట్స్‌కు వెళ్లే రహదారిని రోడ్డు వేయడానికి తవ్వడం, సకాలంలో పూర్తి చేయకపోవడం వంటి కారణాలతో ఈ రోడ్డు పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. అధికారులు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించడంలో విఫలం అవుతున్నారు. కనీసం ఇప్పటికైనా మేల్కొని సరైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


సత్యం హైట్స్ ఎదురుగా రోడ్డుపై నిలిచిన నీరు


గుంతల పడిన రోడ్డుపై ప్రమాదకరంగా వెళుతున్న ద్విచక్ర వాహనదారు

'ధన్వంతరి' విచారణకు ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలి

- ధన్వంతరి బాధితుల ఫోరం కన్వీనర్ గిరిప్రసాద్‌శర్మ

బర్కత్‌పుర, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ధన్వంతరి ఫౌండేషన్ అక్రమాల విచారణకు ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలని ధన్వంతరి బాధితుల ఫోరం కన్వీనర్ గిరిప్రసాద్‌శర్మ డిమాండ్ చేశారు. పెట్టుబడుల పేరుతో రూ.వెయ్యి కోట్లు మోసగించిన ధన్వంతరి ఫౌండేషన్ ఎండీ కమలాకర్‌శర్మను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మంగళవారం ధన్వంతరి ఫౌండేషన్ బాధితులు కాచిగూడ నుంచి సీసీఎస్‌కు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా గిరిప్రసాద్‌శర్మ మాట్లాడుతూ ఉమ్మడి ఏపీలో జరిగిన అగ్రిగోల్డ్ కుంభకోణం కంటే ధన్వంతరి కుంభకోణం చాలా పెద్దదని, వేలాది మంది బాధితులు ఉన్నారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే జోక్యం చేసుకొని కేసు విచారణ సత్వరమే పూర్తయ్యేలా ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ధన్వంతరి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సీగల్ కేఫ్ చౌరస్తా వద్ద గల ధన్వంతరి ఫౌండేషన్ కార్యాలయాన్ని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

భార్య మృతికి కారణమైన భర్తకు రిమాండ్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): గుండ్లపోచంపల్లిలోని యూఎస్ఓ ఆర్‌కె అపార్టుమెంట్ ఫ్లాట్ నం.113లో నివాసం ఉంటున్న పిన్న శశికాంత్, సుమలకు గత కొన్ని సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి వరుణ్ సాయి, చాణిక్య ఇద్దరు పిల్లలు. కొద్ది రోజుల నుంచి సుమన్‌ను భర్త, అత్తమామలు అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్నారు. పలుమార్లు ఇరు కుటుబ సభ్యుల మధ్య ఒప్పందాలు కూడా జరిగాయి. అయినా వారి తీరు మారలేదు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన సుమన్ నవంబరు 10న ఉదయం గుండ్లపోచంపల్లి రైల్వేట్రాక్‌పై ఆత్మహత్య చేసుకుంది. ఈమేరకు మృతిరాలి తల్లి మీనా 4న పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. భర్త శశికాంత్‌ను రిమాండ్‌కు తరలించి, వృద్ధులైన అత్త, మామలకు నోటీసులు జారీ చేసినట్టు పోలీసులు తెలిపారు.

గంజాయి విక్రేతకు రిమాండ్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): తాగడానికి గంజాయి తెచ్చుకున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొంపల్లిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న బంగారు రాజు కుమారుడు భూపతిరాజు అఖిల్‌వర్మ(32)ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంటాడు. గంజాయిని తాగడానికి, విక్రయించడానికి తెచ్చుకున్నాడనే సమాచారం అందుకున్న నార్కోటిక్, పేట్‌బషీరాబాద్ పోలీసులు అతనిని పట్టుకొని, 1 కేజీ 15 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): పేట్‌బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన మహేష్‌దేవరావు సిండే (32)బతుకు దెరువు కోసం వలస వచ్చి, కాప్రాలో నివాసం ఉంటున్నాడు. శ్రీనివాస్ అనే కాంట్రాక్టర్ వద్ద సెంట్రింగ్ పనులు చేసుకుంటూ సిండే జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల పేట్‌బషీరాబాద్‌లోని ఓ భవనం ఐదవ అంతస్తుకు సెంట్రింగ్ కొడుతుండగా ప్రమాదవశాత్తు సోమవారం సాయంత్రం కిందపడిగా తీవ్ర గాయాలయ్యాయి. అతడిని తోటి కార్మికులు సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం సిండే మృతి చెందాడు. కాంట్రాక్టర్, ఇంటి యజమాని నిర్లక్ష్యంతోనే తన భర్త చనిపోయాడని భార్య నమృత పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.